తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :262 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 05 ఆదివారం జనవరి 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని
# కాంగ్రెస్

▶▶ గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు ▶▶ గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది ▶▶ గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జనవరి4తెలుగు వెలుగు:**

వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు.

వివరాలు 2లో



### కార్టర్ మరణంతో 30 రోజులు
# జెండా అవనతం
## బైడెన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన ట్రంప్

**న్యూయార్క్,జనవరి4తెలుగు వెలుగు:**

అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో 30 రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. అంతేకాక దీనిపై అమెరికన్లు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.'నేను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉంటుంది. ఇది చాలా గొప్ప విషయంగా వారు భావిస్తున్నారు. ఎందుకంటే వాస్తవంగా వారికి దేశం అంటే ప్రేమ లేదు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణం కారణంగా.. కాబోయే అధ్యక్షుడి ప్రారంభానికి జెండా అవనతమై ఉండటం బహుశా ఇది మొదటిసారి కావచ్చు. ఎవరూ దీన్ని చూడాలని అనుకోరు. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ సంతోషంగా లేరు' అని ట్రంప్ రాసుకొచ్చారు. మరోవైపు.. తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జీన్ పియర్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ జనవరి 20న అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 తెలిపారు. 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా కార్టర్ పని చేశారు.

### సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని
# క్షమాపణ చెప్పాలి : కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 4 తెలుగు వెలుగు:**

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

వివరాలు 2లో

# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు
## ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం



బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు.

వివరాలు 2లో

# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం
## ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన

తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**



వివరాలు 2లో



# కేటీఆర్‌పై కావాలనే తప్పుడు కేసులు
## రైతు భరోసా డైవర్టు కోసమే ఏసీబీ కేసు : జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, జనవరి 4 తెలుగు వెలుగు:**

రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

వివరాలు 2లో

# ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు
## బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం



**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు,

వివరాలు 2లో

### మహిళల ఆర్థిక బలోపేతానికి
# సిఎం కృషి
వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు
## మంత్రి సీతక్క వెల్లడి



**రంగారెడ్డి,జనవరి4తెలుగు వెలుగు:**

సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని

వివరాలు 2లో

### ప్రపంచానికి వ్యాక్సిన్
# అందించగలిగాం
## భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**



కరోనా సమయంలో వ్యాక్సిన్ అందించగలిగే స్థాయికి మనం చేరుకున్నామని భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల అన్నారు. వసుధైక కుటుంబంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అందుకే విజయాలు సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు. విజయానికి షార్ట్ కట్స్ ఉండవని.. కష్టపడితేనే ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా వైభవంగా జరుగుతున్నాయి.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## ఎదురుదాడి రాజకీయాలు !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు

రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు

మొదటి పేజీ తరువాయి

తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

## కేటీఆర్‌పై కావాలనే తప్పుడు కేసులు

మొదటి పేజీ తరువాయి

దేశంలో అతి చెత్త కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన కేసు తప్ప మరొకటి లేదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బడే బాయ్, చోటే బాయ్ కలసి ఏం పనులు చేస్తున్నారో ప్రజలు గమమనిస్తున్నారు. అయినా వీళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చినోడు తెలుసంట.. తీసుకున్నోడు తెలవదంట.. ఇది ఏం కేసో రేవంత్ రెడ్డికే తెలియాలి. తీసుకున్నోడు వచ్చి రేవంత్ రెడ్డిని కలిసిండు కాబట్టి ఆయనపై కేసు లేదు.. ఇందులో మొదటి నేరస్థుడు రేవంత్ రెడ్డి అందులో ఎలాంటి సందేహం లేదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టడానికి, రైతులను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్‌పై పెట్టిన కేసును ముందుకు తీసుకువస్తున్నాడని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ జాబితాను ఫైనాన్స్ సెక్రటరీ సంతకం పెట్టి విడుదల చేయాలి. రుణమాఫీ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం అందరికీ రుణమాఫీ చేశామని చెబుతుండు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీకి ఎలాంటి నిబంధనలు పెట్టలేదు.. ఇప్పుడు నిబంధనలు పెడుతున్నారు. రుణమాఫీ విషయంలో రూ. 46 వేల కోట్లు అని చెప్పి రూ. 36 వేల కోట్లు కేటాయించి, రూ. 26 వేల కోట్లు క్యాబినెట్లో ఆమోదించి రూ. 18 వేల కోట్లను విడుదల చేసి 12 వేల కోట్లను మాత్రమే మాఫీ చేశారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్ తెచ్చిన ప్రతి అప్పుకు ఆస్తి ఉందని, సంవత్సర కాలంలో మీరు తెచ్చిన రూ. 1,28,000 కోట్లతో ఎక్కడైనా ఒకచోట ఒక్క ఆస్తి నిర్మాణమైన చేశారా చెప్పాలి.. కొత్త పథకం ఏమైనా ఇచ్చారా చెప్పాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏ పథకానికి ఒక రూపాయి ఇవ్వకుండా ఢిల్లీకి కొన్ని, మీరు కొన్ని పంచుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన అప్పు వేస్తున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి ఒక ఉద్యోగం ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న ప్రజాప్రతినిధులను ప్రతి వర్గం నిలదీయాల్సిన అవసరం ఉంది అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

## పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

మొదటి పేజీ తరువాయి

ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## మహిళల ఆర్థిక బలోపేతానికి సీఎం కృషి

మొదటి పేజీ తరువాయి

మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి :

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సుచిత్ర ఎల్ల మాట్లాడారు. 'నిన్నటి మహాసభలో సీఎం చంద్రబాబు మా గురించి ప్రస్తావించారు. ఆయన పిలుపుతోనే 1997లో యూఎస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చాం. సాంకేతికత అప్పుడప్పుడే పరిచయం అవుతున్న కొత్తలో బయోటెక్ రంగంలోకి ప్రవేశించాం. భారత్‌లో 1990లో జనాభాకు తగ్గ వ్యాక్సిన్‌లు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో జీనోమ్ వ్యాలీలో వేసిన బీజంతో.. ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. వ్యాక్సిన్ మనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా.. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. హైదరాబాద్ నుంచి ఎక్కువ శాతం వ్యాక్సిన్‌లు పంపుతున్నాం. అంతర్జాతీయ పేరెన్నికగల పరిశ్రమలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ప్రపంచానికి వ్యాక్సిన్ పంపే స్థాయిలో మనం ఉండాలని ప్రధాని మోదీ చెప్పారు. గత ఐదేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకున్నాం. కరోనా సమయంలో 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇవ్వగలిగాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాణిస్తున్నారు. దేశంలో మిగిలిన రంగాలతో పాటు బయోటెక్నాలజీలోనూ అగ్రగామిగా ఉన్నాం. యువత, భవిష్యత్ తరాల వారు ఏఐను అందిపుచ్చుకోవాలి. తెలుగు మహాసభలు నిర్వహించడం, పాల్గొనడం పండగలానే అనిపిస్తోంది' అని సుచిత్ర ఎల్ల అన్నారు.

# బీసీల రిజర్వేషన్ తగ్గించినందుకు మీ బాపు కేసీఆర్ మీద పోరాటం చెయ్ కవిత..

## బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ఏంది..?

**ఫామ్ హౌస్ ముందు దీక్ష చేపట్టు..**

**బిసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ల కేటాయింపులోనూ తీవ్ర అన్యాయం..**

**ఈ సోయి ఆనాడు ఎందుకు లేదు ..**

**బీఆర్ఎస్ లో కాంపిటీషన్ తట్టుకునేందుకే బీసీలపై కపట ప్రేమ**

**కడుపులో కోపం పెట్టుకొని బీసీలను మభ్యపెట్టడమేంటి..?**

**బికాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 4**

నాడు అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్ ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకు తున్నదని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్ 42% పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడంతో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు.బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలో 119 స్థానాలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి కేవలం 28 స్థానాల్లో బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు అందించారని పేర్కొన్నారు. సరిగా వారికి టిక్కెట్లు కేటాయించగా తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. 28 మంది అభ్యర్థులకు టికెట్లు ఇస్తే 14 మంది అభ్యర్థులు గెలిచారని తెలిపారు. అదేవిధంగా 2018 ఎన్నికల్లో 24 మంది బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తే 19 మంది గెలిచారని పేర్కొన్నారు. 2023 లో 22 మంది బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఆర్ఎస్ నుంచి టికెట్లు కేటాయిస్తే తొమ్మిది మంది విజయం సాధించారని పేర్కొన్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో కేవలం రెండు స్థానాలు బీసీలకు కేటాయించారని, రెండు స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారని పేర్కొన్నారు. 2019లో కేవలం ముగ్గురు బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తే ఒక స్థానంలో విజయం సాధించారని చెప్పారు. గత సంవత్సరం 2024లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోతారను ముందే తెలుసుకొని ఆరుగురు అభ్యర్థులకు ఎంపీ టికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరు స్థానాల్లో అభ్యర్థులంతా ఓడిపోయారని, బీసీ అభ్యర్థులను మోసం చేసిన చరిత్ర



కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుదని ఆరోపించారు. బిజెపితో పార్లమెంట్ ఎన్నికల్లో కుమ్మక్కై బీసీ అభ్యర్థులకు వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోను బీసీలకు సరిగా టికెట్లు కేటాయించలేదని ఆరోపించారు.కెసిఆర్ కుటుంబంలోనే ఎప్పుడు పదవులు ఉండాలనే ఆలోచన ఉంటుందని, కానీ బీసీ బీఆర్ఎస్ నేతలను ఎంతో మందిని అనగదొక్కారని మండిపడ్డారు. నిజామాబాద్ లో బీసీ ఎంపీ అభ్యర్థి అరవింద్ చేతిలో ఓడిపోయిన కవితకు ఆరు నెలలోపే ఎమ్మెల్సీ ఉద్యోగం అందించిన ఘనత కెసిఆర్ దని పేర్కొన్నారు. అదే బీసీ నేతలకు అన్యాయం జరిగితే మాత్రం దగ్గరికి తీసిన దాఖలాలు లేని లేవని ధ్వజమెత్తారు. పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన బీసీ నేతలకు నామమాత్రమైన మంత్రి పదవులు అందించి వారిని అవమానించారని రాజేందర్ రావ్ ఆరోపించారు. బీసీ నేతలకు మంత్రి పదవులు కేటాయించడంలోనూ వివక్షత చూపారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో సీనియర్ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ ను అవమానకరంగా పార్టీ నుంచి బయటకు పంపించిన నీచ చరిత్ర కేసీఆర్ దని విమర్శించారు.కవితకు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని, కడుపులో కోపం పెట్టుకొని పైకి కత్తితో బీసీల సమస్యలపై పోరాటం చేస్తున్నానని కొత్త డ్రామాలు వేస్తున్నదని, ఎన్ని డ్రామాలు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు.బీసీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోని సాధ్యమవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకే కులగణన సర్వే చేపట్టిందని గుర్తు చేశారు. ఆ కుల గణన సర్వేలో కూడా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పాల్గొనకపోవడం దారుణమని మండిపడ్డారు. దీన్నిబట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లకు వారు వ్యతిరేకమని అర్థమవుతున్నదని పేర్కొన్నారు. పైకి మాత్రం బీసీలపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను 50% కంటే ఎక్కువగా పెంచి తీరుతామని స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర కులగనన సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ప్రస్తుతం నమ్మే స్థితిలో లేరని రాజేందర్ రావు తెలిపారు.

# సీఎం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న

**సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**తెలుగు వెలుగు కూసుపంచి జనవరి 4**

కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఐతగాని సావిత్రికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న గౌరవ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి గారు, హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, మొక్క ఉపేందర్, కొండా శ్రీనివాస్, ఐతగాని నర్సింహారావు, అంబాల శరత్ గౌడ్, మండల నాయకులు మాజీ ఎంపీపీ జూకురి గోపాలరావు, బానోతు శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మంకెన వాసు, చిలకబత్తిని రామారావు, జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, భారీ శ్రీనివాస్, కొండా మహిపాల్ తదితరులు



# కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న

**జిల్లా ఎమ్మార్వోలు**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 04**

సంగారెడ్డి జిల్లా టిజిటిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండల రెవెన్యూ అధికారులు (ఎమ్మార్వోలు) ఇటీవల కలెక్టర్ వల్లూరి క్రాంతిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో, రెవెన్యూ అధికారులు తమ మండలాలలో ఎదురవుతున్న సమస్యలు, రెవెన్యూ పనిలో ఇబ్బందులు, మరియు ఉద్యోగులతో సంబంధం ఉన్న వివిధ అంశాలను ప్రస్తావించారు. వారు వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కలెక్టర్ అన్ని సమస్యలను శ్రద్ధగా విన్నారు మరియు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిజిటిఏ ప్రెసిడెంట్ హసీనా బేగం (తహసీల్దార్ మొగుడం పల్లి) మరియు ప్రధాన కార్యదర్శి అబుల్ నజీమ్ ఖాన్ (తహసీల్దార్ కంగ్టి) పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

**కూసుమంచి తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని ఈరోజు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కూసుమంచి మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాలరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం



# మల్లన్న సాగర్ ఉట్టిదే అంటివిగా రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు ఆయువు పట్టుగా ఎలా మారుతుంది రైతు భరోసాకు కొర్రీలు పెడుతూ రైతులను అవమానపరుస్తున్నావు?

**సిద్ధిపేట టౌన్ న్యూస్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మల్లన్న సాగర్ పనికిరాని ప్రాజెక్టు అని అవసరం లేకున్నా మల్లన్న సాగర్ నిర్మించినవు అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని విమర్శించ్చిన రేవంత్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్ కు 20 టీఎంసీల నీళ్ళు తీసుకుపోవడానికి ప్రతిపాదనలు ఎలా చేశావు రేవంత్ రెడ్డి అని కొండం రవీందర్ రెడ్డి, వైస్ యంపిపి కీసరి పాపయ్య, యంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టమేన శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లు అన్నారు.శనివారం నాడు హరీష్ రావు గారి క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ రైతులకు రైతుభరోసా క్రింద ఎకరానికి 15 వేలు ఇచ్చి రైతులను ఆదుకుంటాం మాకు ఓట్లు వేస్తే రైతులకు 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి గద్దెనెక్కినాక తెడ్డు చూపిస్తూ రోజుకో కొర్రి పెడుతూ రైతులను అవహేళన చేస్తున్నాడని వారు మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉత్తదేనని మల్లన్న సాగరు అవసరంలేనిది అని మాట్లాడిన రేవంత్ రెడ్డి సంవత్సరానికి 20 టీఎంసీలు నీరును హైదరాబాద్ ప్రజలకు తాగడానికి అందించాలని ఎలా ప్రతిపాదించారో చెప్పాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీష్ రావులు ముందుచూపుతో ఈ ప్రాజెక్టులను నిర్మించారని ఒక రోజుతో ఒక కాలంతో పోకుండా శాశ్వతంగా రైతులకు సాగునీరు ప్రజానీకానికి తాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో ఈ ప్రాజెక్టులను నిర్మించారని మీలాగా అబద్ధాల మాటలు మాట్లాడుతూ కాలాన్ని వెల్లదీయలేదని ఏ పని చేసిన ప్రజల కోసమే నని ప్రజల కోసం వారు పరితపించారని మీరు మీ స్వలాభాల కోసం పదవుల కోసం పాకులాడుతూ అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కావు రేవంత్ రెడ్డి అని వారు అన్నారు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లేకుంటే ప్రభుత్వాన్ని మెడలు వంచైనా రైతుబంధు రైతులకు ఇప్పిస్తామని వారు హెచ్చరించారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

**ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మరియు శివరాథోడ్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 04**

తెలంగాణ రాష్ట్ర సచివాలయ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు వారితో పాటు శివ రాథోడ్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంతరం ఎమ్మెల్యే నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులు,సమస్యలను మరియు నామినేట్ పదువుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సీఎం గారికి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో సీఎం గారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మరియు సినిమా ఫోటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,శివ రాథోడ్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు



# దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

- ఘనంగా ఆంజనేయ స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణస్వీకారం.
- కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు.
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రణవ్.

**తెలుగు వెలుగు ప్రతినిది కరీంనగర్ జనవరి 04**

హుజురాబాద్ ప్రాంతంలోని దేవాలయల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,ఆంజనేయ స్వామి తనకు ఎంతో ఇష్టమైన దైవమని,నూతన సంవత్సరంలో తొలి వేడుకగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో గల హనుమాన్ దేవాలయంలో ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు ఘనస్వాగతం పలికిన అనంతరం కమిటీ చేత ఆలయ ఈవో సుధాకర్ చైర్మన్ గా కొలిపాక శంకర్,కమిటీ డైరెక్టర్లగా పున్నం చందర్,ప్రతాప నాగరాజు,బుసారపు శంకర్,మాచర్ల నరేష్,ఎర్ర మధులత,గాలిబ్ రాజేందర్ చే ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని,వేములవాడ ఆలయంలాగానే ఇల్లందకుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే వాటికి కూడా కమిటీ నియామకం జరుగుతుందని అన్నారు.కొన్నేళ్లుగా పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డ హనుమాన్ దేవాలయ పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువుదీరిందని,ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మిస్ చార్జింగ్ పెంచకుండా పోషకాహారము ఎలా

**మెనూ చార్జీలు పెంచకుండా పోషకాహారం ఎలా?: నిమ్మాటురి రామకృష్ణ**

**తెలుగు వెలుగు కూసుమంచి**

కూసుమంచి: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శనివారం ఏఐటియుసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కూసుమంచి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (%ూ×ుఖజ%) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికులు పిల్లలకు అన్నం వండి వడ్డించడమే కాక వారు కిరాణా షాపుల వద్ద అప్పులు తీసుకువచ్చి వడ్డించడం జరుగుతుందని కానీ బిల్లులు మాత్రం అరకొరగా వస్తున్నాయని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కోడిగుడ్ల బిల్లులను 9, 10తరగతుల బిల్లులను అల్పాహార బిల్లులను రాగి జావా తయారు చేసినందుకు గ్యాస్ బిల్లలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా పోషక ఆహారం ఎలా పెట్టాలని, మెనూ ఛార్జీలను ప్రతి విద్యార్థికి 30 రూపాయలకు పెంచాలని కోడిగుడ్లను ప్రభుత్వమే ఇవ్వాలని, వంటగ్యాస్, వంట పాత్రలు ప్రభుత్వమే ప్రభుత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ తదితర సమస్యలను పరిష్కరించాలని, సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణకుమారి, నందిని, లక్ష్మి, సునీత, శాంతమ్మ, నిర్మల, సుగుణ, పార్వతి, మల్లమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# శాంతినికేతన్ విద్యాలయం క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయం వారి నూతన క్యాలెండర్ ను %వీ=జ% కార్యాలయం నందు మండల విద్యాధికారి శంకర్ గారు ఆవిష్కరించడం జరిగింది మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు ముందుగా తెలియజేస్తూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మన మండలంలో మంచి విద్యను బోధించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉన్నత ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని అన్నారు మూడు మతాల క్యాలెండర్లను ముద్రణ చేసి పంపిణీ చేస్తున్న శాంతినికేతన్ విద్యాలయ యాజమాన్యాన్ని మండల విద్యాధికారి శ్రీ శంకర్ గారు అభినందించడం జరిగింది ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా అత్యుత్తమ విద్యను అందిస్తూ సదాశివపేట పట్టణానికి మండలానికి ఉత్తమ విద్యను అందిస్తున్నామని ఇకముందు కూడా మండల విద్యాధికారి సూచనల ప్రకారం ఉత్తమ ఫలితాలను సాధించడానికి శాంతినికేతన్ విద్యాలయం తప్పక కృషి చేస్తుందని అన్నారు అదేవిధంగా మండలంలోని విద్యా అభిమానులందరికీ కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరవిందశ్రీ ,బొబ్బిలి గామా%ూ+ ఎవీ% నాగభూషణం గారు ఉపాధ్యాయులు అక్బరుద్దీన్ పాల్గొన్నారు



# డ్రగ్స్ మాదకద్రవ్యాలు మరియు సామాజిక మాధ్యమాలపై అవగాహన సదస్సు

**తెలుగు వెలుగు ప్రతినిధి.రాయికల్ జనవరి 4**

రాయికల్ లోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల అవగాహన సదస్సులో సమాజంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తమ పిల్లల పైన అవగాహన కలిగి ఉండాలని మరియు విద్యార్థి యొక్క అడుగుజాడలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని డ్రగ్స్, మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని, సమాజం కొత్త పోకడలు తొక్కుతున్న తరుణంలో సామాజిక మాధ్యమాలకు పిల్లలు బానిసలు కాకుండా వారికి కావలసినంత ఒక గంట టైము రోజువారి కేటాయించాలని వారితో ప్రేమగా మాట్లాడి వారి అభిరుచులకు తగ్గట్టుగా భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషించాలని చదువుతోపాటు పిల్లలను అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలకు సహాయ సహకారాలు అందించాలని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ యజ్ఞశ్రీ,, అనిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు..






# నియాగమాక పత్రాలు అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన

**ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన**

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**తెలుగు వెలుగు ఖమ్మం**

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్ సాహెబ్, యాస వెంకటేశ్వరరావు, పిల్లెల రామ లక్ష్మయ్య, బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి, బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు, సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని..అభయామిచ్చారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను, కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, నాయకులు దొడ్డా నగేష్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అవగాహన సదస్సు






**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి రెవెన్యూ శాఖ , పోలీస్ శాఖ ,రవాణా శాఖ , రోడ్లు మరియు భవనాలశాఖ , పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడారు . జిల్లాలోప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) వద్ద ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ట్రాఫిక్ సమస్యలను తొలగించడానికి సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద పోలీస్ శాఖకు మోటార్ బైకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు కల్పించడం, పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లాలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని అవుతుందని తెలిపారు . ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ,కళాశాలల విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రమాణాలపై ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి పాఠశాలల యాజమాన్యాలతో చర్చించడం జరిగిందని తెలిపారు .జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు . అనంతరం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలమేరకు జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విస్తృతంగా జిల్లాలోప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, రంగోలి, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని ప్రమాదాలనివారణచర్యలు చేపట్టాలని తెలిపారు . క్షతగాత్రులకు హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు అందే విధంగా ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు.ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులచే ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా ఆర్%డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చూడాలని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు . రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు తెలిపిన విధంగా ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం చేయాలనీ స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోఅదనపు కలెక్టర్ మాధురి ( రెవెన్యూ ), అదనపు ఎస్పీ సంజీవరావు ,జిల్లా రవాణా శాఖాధికారిణి ఏం.అరుణ , ఈ ఈ ఆర్ %డ%బి రవీందర్,ఈ ఈ పి ఆర్ జగదేశ్, సంబంధిత శాఖల అధికారులు,తదితర పాల్గొన్నారు.

# ఎమ్మెన్నార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 4::**

హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఎమ్మెన్నార్ హాస్పటల్, మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెద్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మెన్నార్ హాస్పటల్ వారి సౌజన్యంతో వివిధ రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిరిపుర మాజీ ఎంపీటీసీ నరేందర్, మాట్లాడుతూ ఎమ్మెన్నార్ ఆస్పత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని అభినందించారు. ఈ ఉచిత క్యాంపు వల్ల 150 మంది పరీక్షలు నిర్వహించి పదిమంది శాస్త్ర చికిత్స నిమిత్తం ఎమ్మెన్నార్ ఆస్పత్రికి రిఫర్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు,మెడ్విన్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 4:**

పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి న్యాయవాది చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో శనివారం అయినా పట్టభద్రులను కలిసి ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 లో డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా సీఈవో తెలంగాణ వెబ్సైట్లో పేరు చిరునామా ,ఫోటో ,ఆధార్ ,ఓటర్ కార్డు, డిగ్రీ మెమో వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు నిరుద్యోగ సమస్యపై పోరాడుతున్న తమకు మీ సంపూర్ణ మద్దతు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పోలా విజయకుమార్, న్యాయవాదులు దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, రాము, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ కు అదనపు బస్సులు కేటాయించాలని మంత్రికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి వినతి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 04**

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి శనివారం హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్లో రోడ్డు రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చ ఇచ్చి నూతన సంవత్సరం శుభాకంక్షలు తెలిపారు. అదే విధంగా నారాయణఖేడ్ నియోజకవర్గం ఆర్టీసి బస్సు డిపోకు అదనపు బస్సులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు



# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రానున్న మాజీ స్పీకర్ మధుసూదనా చారి

**శంకర్‌పల్లి తెలుగు వెలుగు జనవరి 4**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి ఈనెల 6వ తేదీ తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి రానున్నారని ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి తెలిపారు. శనివారం నగరంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఆలయ చైర్మన్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి శివాలయానికి ఆహ్వానించారు. సోమవారం తప్పకుండా శివాలయానికి వస్తున్నట్టు ఎమ్మెల్సీ తెలిపినట్టు చైర్మన్ పేర్కొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలి







-రోడ్డు ప్రమాదాలను నివారించడానికి

-ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలి -

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**వనపర్తి ప్రతినిధి జనవరి 4**

**తెలుగు వెలుగు న్యూస్**

ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి అరికట్టేందుకు కృషిచేయాలని రాష్ట్ర రవాణా,బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం మధ్యాహ్నం రోడ్డు భద్రత మాసోత్సవాల పై హైదారాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సర రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేదని, రోడ్డు భద్రతా పై అత్యంత ప్రాధాన్యత దృష్ట్యా దీనిని రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని స్కూల్, కళాశాలల్లో ట్రాఫిక్ ట్రాక్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మాట్లాడుతూ చాలా మందికి ట్రాఫిక్ రూల్స్ తెలియవని అడ్డదిడ్డంగా వాహనాలు నడపటం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రతిరోజూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అందువల్ల ప్రమాదాల నివారణకు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించటం, ర్యాలీలు ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలకు, పాఠశాలల్లో ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించేందుకు ప్రాంతాల వారీగా లింక్ ఏర్పాటు చేసి అక్కడి ప్రజలు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 కు సమాచారం ఇవ్వడం, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించడం పై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత మాసొత్సవాలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యాలయాల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని వాహన దారుల పై జరిమానాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనపై పరిమితికి మించి ప్రయాణం చేయడం, రాంగ్ రోడ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని, ర్యాష్ డ్రైవింగ్ చేసేవాళ్లను గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్.టి. ఒ మానస, పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య, రోడ్లు భవనాలు డి. ఈ సీతారామ స్వామి ఎన్.ఐ.సి. ఐ.ఆర్.ఎ.డి. నుండి మురళీ కృష్ణ,డి.యం ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు కాజా పటేల్ను పరామర్శించిన

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ టి.అంజయ్య నగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజా పటేల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని శనివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మున్నాభాయ్, కన్నయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ క్రీడాకారుని అభినందించిన

## డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్

**ఖమ్మం తెలుగు వెలుగు స్టాపర్**

కామేపల్లి మండలం పండి తాపురం గ్రామానికి చెందిన వంగివరపు రోహిత్ శర్మ గత సంవత్సరం డిసెంబర్ 27నుండి 30వ తారీకు వరకు జరిగిన ఉత్తరప్రదేశ్, మధుర లో టెన్నిస్ క్రికెట్ అండర్ 19, జాతీయ పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచినందుకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రత్యేకంగా అభినందినించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన మానసికో ల్లాసము , ఆరోగ్యంతో పాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, ఈరోజులలో పోటీలో గెలవడం అంటే మాములు విషయం కాదని, క్రమశిక్షణ, ప్రతిభ ఉంటేనే తప్పసాధ్యపడదని, ఒక మామూలు సాధారణ పూజారి కుమారుడు ఆ స్థాయికి ఎదగటం చాలా గొప్ప విషయమని, ప్రతి విద్యార్థి స్పూర్తి గా తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు బద్దల శేఖర్ రబ్బానీ పాషా, అంబటిపూడి వెంకటయ్య, రాయల నాగ శంకర్, అంబడిపూడి వెంకటేశ్వర్లు,సీతారామాంజనేయశర్మ, మేకల లక్ష్మీనారాయణ, మల్లికార్జున్ తిరపయ్య మరియు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పథకాలలో పైరవీలకు ఆస్కారం ఇవ్వద్దు

## స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్

**వనపర్తి ప్రతినిధి జనవరి 4 తెలుగు వెలుగు న్యూస్**



వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో పైరవీలకు ఆస్కారం ఇవ్వవద్దని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గ్రామాల్లో ఇప్పటికే పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయుటకు సర్వేలను ముమ్మరం చేసింది. అధికారులు పారదర్శకంగా నిరుపేదలకు అందవలసిన పథకాలను ప్రజలకు అందించే విధంగా ముందుకు సాగాలని కోరా రు. విద్యా వ్యవస్థలో ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా ఒక భాగమే ప్రభుత్వం నుంచి అందించే సత్కారాలు పురస్కారాలు ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా అందే విధంగా చూడాలని కోరారు. వనపర్తి పట్టణంలో సీఎం కప్ పేరిట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణ సుందరీకరణకు లక్షల రూపాయలు వేచినట్లు కౌన్సిల్ తీర్మానంలో ఉంచారని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుస్తుంది. క్రీడా పాలన సుందరీకరణకు లక్షల రూపాయలు వేచిస్తే రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులకు కనీసం క్రీడా దుస్తులు క్రీడా పరికరాలు ఎందుకు ఇయ్యలేక పోయారని ప్రశ్నించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రభుత్వంతో సహాయ సహకారాలు అదే విధంగా చర్యలు చేపట్టాలి. సీఎం కప్ క్రీడల ద్వారా లబ్ధి పొంది%శీ%ది ఎవరు ఇతర జిల్లాల్లో క్రీడా దుస్తులను ఏర్పాటు చేశారు మరి మన జిల్లాలో ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అందవలసిన 28 రకాల కిట్లు బెడ్లు,దుప్పట్లు రగ్గులు తక్షణమే అందజేయాలని కోరారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెనూ బోర్డు ప్రకారం అందవలసిన భోజనాన్ని అందించే విధంగా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని కోరారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు ఏర్పాటు చేయని పాఠశాలలను గుర్తించాలి. (ఎస్ఎస్ఏ )సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె విద్యావ్యవస్థ పై ప్రభావం చూపుతుంది కనుక ప్రభుత్వం స్పందించాలని కోరారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఆదివాసి దళితులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

## ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కురుసంగా వేణు... .

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్. జనవరి 4.**



కాంగ్రెస్ ప్రభుత్వం కులాల చేపట్టిన తరుణంలో కులాల జనాల్లో భాగంగా రిజర్వేషన్లు మార్చే ప్రయత్నంలో జరుగుతుంది కాగా అతి తక్కువ జనాభా గల ఆదివాసి మరియు దళితులకు ప్రథమ రిజర్వేషన్లు ప్రాథమిక కల్పించాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కురుసగా వేణు అన్నారు జగిత్యాల జిల్లాలో గ్రామాలు పంచాయతీలుగా మారిన తరుణం నుండి ఎస్సీ ఎస్టీలు నివసిస్తున్న కొన్ని గ్రామాల్లో రిజర్వేషన్ రాకపోవడం శోచనీయమని అన్నారు ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో దాదాపు ఇప్పటివరకు ఎస్టీ సర్పంచ్ రిజర్వేషన్ రాలేదని రైకల్ మండల్ తట్లవాయి ధావన్ పెల్లి గ్రామంలో ఎస్సీలు నివసిస్తున్నప్పటికీ ఎస్సే రి రిజర్వేషన్ రాలేదని ఇలా చాలా మండలాల్లో చాలా గ్రామాల్లో ఎస్సీ ఎస్టీలను నివసిస్తున్న గ్రామాలు రిజర్వేషన్ రాకపోవడం దారుణమని రాజ్యాంగంలో భాగంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఇలాంటి పరిస్థితులు ఉండడం ఎస్టిఎస్లపై ప్రభుత్వ చిన్న చూపే అని అన్నారు ఇకనైనా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో గౌరవ రేవంత్ రెడ్డి గారి సర్కారు ఆచితూచి ఆలోచించి ఆదివాసి దళితులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని వారు అన్నారు

# రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన

## -ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించాలని

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

**వనపర్తి ప్రతినిధి జనవరి 4 తెలుగు వెలుగు న్యూస్**

శనివారం మధ్యాహ్నం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రోజుకో కార్యక్రమం చొప్పున షెడ్యూల్ రూపొందించాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలకు బ్లాక్ స్పాట్ గా గుర్తించిన 49 ప్రదేశాల్లో సైన్ బోర్డులు పెట్టడం, స్పీడ్ బ్రేకర్ అమర్చడం తదితర చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. పట్టణంలో రోడ్డు మధ్యలో ప్రమాదకర టర్నింగ్ పాయింట్ లను తొలగించాలని ఆదేశించారు. పోలీస్, రవాణా శాఖ అధికారులు సిబ్బందిని పెంచి నిబంధనలు పాటించని (హెల్మెట్ ధరించకపోవడం, పరిమితికి మించి ప్రయాణించడం, అడ్డ దిడ్డంగా వాహనాలు నడపటం, పార్కింగ్ లేని చోట పార్కింగ్ చేయడం)వారిపై జరిమానాలు విధించాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. కలక్టరేట్, ఎస్పీ కార్యాలయం వచ్చే వారు హెల్మెట్ లేకుండా వస్తే జరిమానాలు విధించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అది కార్యరూపంలో ఉండాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్టీవో మానస, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, రోడ్లు భవనాల డి. ఈ సితారామ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# బ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్లోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, %ంష% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జెండా ఆవిష్కరించిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తెలుగు వెలుగు కూసుమంచి**

మంత్రివర్యులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి గారు లింగారం తండా గ్రామపంచాయతీ శివారు గన్య తండాలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు బానోతు రవి గుగులోతు లచ్చు బిచ్చ నాగేశ్వరరావు మాతృ రామ్మూర్తి బాలాజీ తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

**కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి**

**సదాశివపేట మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల నిరసన దీక్షలు.**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట) .**

మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రోజు సదాశివపేట మునిసిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ లో ,మున్సిపాలిటీలలో సుమారుగా 60 వేల మంది కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పే తదితదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికుల పని చేస్తున్నారని వీరికి కనీస వేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడీకి ప్రభుత్వాలే పాల్పడుతున్నాయని విమర్శించారు. సంవత్సరాల తరబడి పనిచేసిన పర్మినెంట్ సంగతే ప్రభుత్వాలు ఎత్తడం లేదని కనీస వేతనం అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.అర్హత కలిగిన వారికి ప్రమోషన్ల సౌకర్యం కల్పించడం లేదని కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు లేకుండా పని అప్పజెప్తున్నారని దీంతో ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి నష్టపరిహారం చెల్లించడం లేదని విమర్శించారు. కాంటాక్ట్ ,అవుట్ సోర్సింగ్ కార్మికులు పర్మినెంట్ కార్మికుల తో సమానంగా చేస్తున్నప్పటికిని పర్మినెంట్ వర్కర్ తో సమానంగా వేతనం అందించడం లేదని అన్నారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును ఈ ప్రభుత్వాలు పెడచెవినా పెడుతున్నాయని విమర్శించారు. శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను కేటాయించాలని సుప్రీంకోర్టు మరియు భారత రాజ్యాంగం చెబుతున్నప్పటికీని ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ పేని కనీస వేతనంగా చెల్లించే ఆనవాయితీ ఉన్నప్పటికిని జీవో నెంబర్ 60 తీసుకొచ్చి మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలలో కోత విధించారని విమర్శించారు. 11వ పిఆర్సి లో మినిమం బేసిక్ పే 19 వేల రూపాయలు ఉండగా నేడు మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనంగా 16,600 మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. పట్టణాల విస్తీర్ణం పెరుగుతావుంది జనాభా పెరుగుతావుంది దానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచడం లేదని అన్నారు. ఉన్న కార్మికుల పైనే పని భారాన్ని వేస్తున్నారని అన్నారు.పట్టణ కేంద్రాల్లో వివిధ పార్కులలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.చెత్త సేకరణ ఆటో డ్రైవర్స్ కి మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని లేనిపక్షంలో జనవరి 6న సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ నిరవధిక సమ్మెలో కైనా వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రవి నగేష్ సుక్కల బాలరాజ్ ,శ్రీనివాస్, రాజు, నందు, మొగులమ్మ రుక్కమ్మ లక్ష్మి సంతోష ప్రమీల అమృతమ్మ పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు



## అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఇస్తాము... మైనంపల్లి హనుమంతరావు

**మైనంపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఇస్తామనీ మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ గంధం రాజులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుకలుగా చేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్ ,సుబ్బు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలించిన బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు చేస్తున్న సర్వే తీరును కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని బోయిన్పల్లి డివిజన్ అబ్రహార్ నగర్ లో ఆయన శనివారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి సర్వే జరుగుతున్న తీరుపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని ఎవరు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా రమేష్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి, పుష్ప రెడ్డి , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సతీష్ రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, రాజేందర్, అస్లాం, అంజాద్, షహేన్షా ,గౌస్ ,మైఖేల్, తదితరులు పాల్గొన్నారు.



## శంకర్పల్లి మున్సిపల్ లో ఇస్తామా ఏర్పాటును పరిశీలించిన ఎమ్మెల్యే కాల యాదయ్య

**తెలుగు వెలుగు జనవరి 4**

ఎమ్మెల్యే కాల యాదయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద ప్రోగ్రాం శంకరపల్లి మున్సిపల్ లో చేయడం ఎంతో సంతోషంగా ఉందని ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా చేసే ఇస్తామా ప్రోగ్రాం అన్ని సక్రమంగా చేసేటట్టు చూసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ శంకర్ పల్లి పట్టణంలోని జంబూరి గ్రౌండ్ లో ఇజ్తిమా గాహ్ కార్యక్రమంలో భాగంగా పలు ప్రదేశాలను పర్యవేక్షించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య"మరియు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

**పురుడు పోసిన తోటి మహిళా**

**గద్వాల్ జిల్లా :జనవరి 04లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆర్టీసీ బస్సులో ప్రయాణి స్తున్న క్రమంలో మరియ మ్మకు పురిటి నొప్పులు వచ్చాయి. ఈ విషయాన్ని గమనించిన తోటి ప్రయాణికులు డ్రైవర్కు చెప్పి బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు.ఈ క్రమంలో మరియమ్మకు పురిటి నొప్పులు తీవ్రం కావడంతో బస్సులోనే మహిళలందరూ కలిసి ఆమెకు పురుడు పోశారు. సాటి మహిళా ప్రయాణికు ల సాయం చేసి ఆమెకు సాధారణ ప్రసవం చేశారు. ఈ ఘటన గద్వాల జిల్లా నందిన్నే గ్రామ సమీపంలో చోటుచేసుకుంది,అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆర్టీసీ సిబ్బంది 108 అంబులెన్స్లోని వారిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి కు తరలించారు. దీంతో తల్లీబిడ్డలు క్షేమం ఉన్నా రు.గతంలోనూ ఈ తరహా ఘటనలు ఆర్టీసీ బస్సులో జరిగాయి.2024 జులైలో ఆర్టీసీ బస్సులో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణికి ఆర్టీసీ కండక్టర్, తోటి మహిళా ప్రయాణికుల సాయంతో పురుడు పోశారు. దీనికి స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వారిని అభినందించారు.....



## 2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు**

**వనపర్తి ప్రతినిధి జనవరి 4 తెలుగు వెలుగు న్యూస్**

శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీఎంఆర్ ధాన్యం విషయంపై రైస్ మిల్లర్ల తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్ కు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని జనవరి 25 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని కూడా రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు మిల్లర్లు ధాన్యాన్ని అప్పగించకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లర్లు నిర్లక్ష్య ధోరణి వీడి సీఎంఆర్ ధాన్యాన్ని అప్పగించి చట్టపరమైన చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఇంకా చాలామంది మిల్లర్లు ఎంత చెప్పినా బ్యాంకు గ్యారంటీలు ఇవ్వడం లేదని, అదే ధోరణి కొనసాగితే ధాన్యాన్ని ఇతరులకు షిఫ్టింగ్ చేయడానికి వెనుకాడబోమని తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కూసుమంచి తెలుగు వెలుగు**

కూసుమంచి మండలం ధర్మతండా లో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి మాలధారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి జనవరి 4 తెలుగు వెలుగు న్యూస్**

శనివారం కలెక్టరేట్లో ని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ 216 జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమానికి వచ్చిన అంధులతో కలిసి కేక్ కట్ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని చెప్పారు. ప్రస్తుతం అందులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందుకు మన జిల్లాలో ఉన్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయు రాలు పెరవలి గాయత్రి, బ్యాంకు ఉద్యోగి మధు ఉదాహరణ అని చెప్పారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పెరవలి గాయత్రి, బ్యాంకు ఉద్యోగి మధు సహా పలువురు అంధులను సన్మానించారు. అదేవిధంగా, అంధులకు వాకింగ్ స్టిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# పెండింగ్లో ఉన్న సబ్సిడీ నిధులు విడుదల చేయాలని

గిరిజన సంఘాల జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

గిరిజన సంఘం అధ్యక్షులు ధర్మ నాయక్

లంబాడి హక్కుల పోరాట సమితి బాల్ రామ్ నాయక్

వనపర్తి ప్రతినిధి జనవరి 4

తెలుగు వెలుగు న్యూస్




హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో...గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేసి పెండింగ్లో ఉన్న సబ్సిడీ నిధులు విడుదల చేయాలని గిరిజన సంఘం అధ్యక్షులు ధర్మ నాయక్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్ గిరిజన సమైక్య అంజయ్య నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాంబాల్ నాయక్ తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ రాష్ట్ర కోశాధికారి వనం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 32 ఆదివాసి గిరిజన తెగల సంక్షేమ అభివృద్ధి రక్షణ చట్టాలు అమలు విధివిధానాల రూపకల్పన షెడ్యూల్ ప్రాంత హక్కులను కాపాడాలని ఉద్దేశంతో 1966 నవంబర్ 16న గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారని సందర్భంగా గుర్తు చేశారు. ఎరుకల కులస్తులకు ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ విభజన కూడా జరగాలని కోరారు.



గిరిజన సహకార సంస్థ ట్రాకర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలు, మైదాన ప్రాంత ఐటీడీఏ ఉన్నా కూడా ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకాలు మైదాన ప్రాంత గిరిజనులకు అందలేదని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న అవినీతి అధికారుల మీద ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం అధ్యక్షులు ధర్మ నాయక్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్ గిరిజన సమైక్య అంజయ్య నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాంబాల్ నాయక్ తోటి సేవా సంఘం ఆత్రం యాదగిరి దేవరాయ యాదగిరి, ఉంద్రాతి రవి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ వినాయక పార్కులో లిఫ్టును ప్రారంభించిన

## పిఏసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ....

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల వినాయక పార్క్ లో సీనియర్ సిటీజన్స్ మరియు యోగ భవనం కు వచ్చే వారి సౌకర్యార్థం కోసం పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ స్వంత నిధులతో రూ. 5 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మించిన లిఫ్ట్ ను శనివారం పరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ యోగ కోసం వచ్చే వారికి, మహిళలకు ,సీనియర్ సిటిజన్ వాళ్ళ సౌకర్యార్థం లిఫ్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారి సౌకర్యార్థం కోసం నా స్వంత నిధులతో రూ. 5 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగినదని దానిలో భాగంగా లిఫ్ట్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలకు, సీనియర్ సిటీజన్స్ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, సీనియర్ సిటీజన్స్ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని తెలియచేసారు. లిఫ్ట్ సౌకర్యార్థం వలన మెట్లు ఎక్కకుండా సులువుగా ఉంటుందని, లిఫ్ట్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో కి తీసుకువచ్చామని ,లిఫ్ట్ ను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ప్రసాద్, రాంచందర్, నాని, చంద్రమోహన్ సాగర్, లింగయ్య, రాధాబాయి, వెంకటేశ్వర్లు, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో తల్లి మృతి

## తట్టుకోలేక తనయుడి ఆత్మహత్య

హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:

హైదరాబాద్ లాలాగూడ పీస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. తల్లి మృతిని చూసి తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరోగ్యం బాగా లేక తల్లి లక్ష్మి మృతి చెందింది. తల్లి మృతిని చూసి తట్టుకోలేక కుమారుడు అభినయ్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ చావుకు ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ లెటర్ రాశాడు. అయితే.. రెండు రోజులుగా తల్లి, కుమారుడి మృతదేహాలు గదిలోనే ఉన్నాయి. ఈ క్రమంలో.. దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తల్లి, కుమారుడు లాలాగూడలో 8 సంవత్సరాల నుండి అద్దెకు నివాసం ఉంటున్నారు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శనివారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. లాలాపేటలోని వినోభానగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మి(52) అభినయ్ (20) లు తల్లీకొడుకులు. వీరిద్దరు ఎనిమిది సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. తల్లి కేన్సర్ పేషెంట్ కావడంతో ఆమె కుమారుడు అభినయ్ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. తల్లి ఆనారోగ్యానికి మందుల ఖర్చుకు, కాలేజీ ఫీజుకై చేతికి దొరికిన పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో ఇంటి యజమాని బ్రహ్మాజీ సదరు ఇంటి తలుపులు ఎంత కొట్టినా ఎవ్వరూ కూడా తెరవకపోవడంతో స్థానిక లాలాగూడ పోలీసులకు సమాచారం అందించాడు బ్రహ్మాజీ. యజమాని ఫిర్యాదుతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలుగొట్టి చూడగా.. అబినయ్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో తల్లి కూడా మరణించి ఉన్నట్లు గమనించారు పోలీసులు. ఈ క్రమంలో పోలీసులు ఇంటిని పరిశీలించగా మృతురాలు లక్ష్మికి సంబంధించిన మెడికల్ రిపోర్ట్ తో పాటు అభినయ్ రాసిన ఒక సూసైడ్ నోట్ కనిపించినట్లు తెలిపారు. అందులో 'నాకు మా అమ్మకు ఆరోగ్య సమస్యలున్నాయి. నాకు తండ్రి కూడా లేడు... మా బంధువుల కోసం వెతక్కండి. ఐ యామ్ సారీ' అని ఇంగ్లీష్ రాసుందని తెలిపారు పోలీసులు. కాగా, తల్లి లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడంతో అది తట్టుకోలేక అబినయ్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు బావిస్తున్నారు. వీరు మృతి చెంది రెండ్రోజులు కావచ్చని భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.



# అతివేగంతో పొలాలలోకి దూసుకెళ్లిన కారు......

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

అతివేగంగా వెచ్చిన కారు పంట పొలాలలోకి దూసుకెళ్లిన ఘటన మండలంలోని పాంబండ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి ఉసిరికపల్లి చౌరస్తా మీదుగా పోతులబోగూడ చౌరస్తా వరకు డబుల్ రోడ్డుపనులు జరుగుతుండగా వెల్దుర్తి మండల కేంద్రంలో శ్రీలక్ష్మి నర్సింగ్ హోమ్ నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ లక్ష్మి దంపతులు కారులో వెల్దుర్తి నుండి ఉసిరికపల్లి వైపు కారులో వస్తుండగా పాంబండ సబ్ స్టేషన్ దాటి రాగానే ప్రమాదవశాత్తు కారు వ్యవసాయ పొలాలలోకి దూసుకెళ్లి బురుదలో పడిపోయింది. ప్రమాద ఘటనను గమనించిన స్థానికులు వెంటనే కారును బురుదలో నుండి బయటకు తీసి కారులో ఉన్న శ్రీకాంత్ గౌడ్ దంపతులను బయటకు తీశారు. స్వల్ప గాయలతో బయటపడ్డ బాధితులను వెల్దుర్తిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



# జిల్లా కలెక్టర్ గారిని కలిసిన

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు... నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కలెక్టర్తో చర్చించారు...నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేయాలని కలెక్టర్ ను కోరారు...గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను విడుదల చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు ...



# మంత్రికి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు వీఆర్ఏల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,కావలి గోవింద్

తెలుగు వెలుగు పెబ్బేరు

తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏల సంక్షేమ సంఘంఅధ్యక్షుడు, కావలి గోవింద్,వీఆర్ఏల సంఘం సభ్యులు,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు పర్యటన శాఖ,జూపల్లి కృష్ణారావును,తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు,జిల్లెల్ల చిన్నారెడ్డిని,హైదరాబాద్ లో అత్తాపూర్ వారి నివాసంలో శనివారం కలిసి2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం ఉపాధ్యక్షులు వరదరాజులు,వీఆర్ఏల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీ దేవమ్మ ను యశోద ఆసుపత్రిలో పరామర్శించిన కావలి గోవింద్

తెలుగు వెలుగు పెబ్బేరు

అనారోగ్యంతో బాధపడుతున్న పెబ్బేరు మండలం (వై)శాఖపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి గోవింద్ శనివారం ఉదయం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వనపర్తి ఎమ్మెల్యే తూడు మెగారెడ్డి చొరవతో మీ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల సహాయం చేస్తామని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



# నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

## ష్యూరిటీలపై సంతకం చేసిన బన్నీ

హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:



బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. రెండు షూరిటీలను, వ్యక్తిగతంగా బాండ్ ను బన్నీ సమర్పించారు. అల్లు అర్జున్ పర్సనల్ మేనేజర్ మరొక షూరిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ వెంట ఆయన మావయ్య చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో షూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# జయహెూ జానపదం

## జానపద కళలకు ప్రోత్సాహం అందించేందుకు ముందుకొస్తున్న

## ఉభయ తెలుగు రాష్ట్రాల ఐటీ కమిషనర్

ఖమ్మం తెలుగు వెలుగు బ్యూరో

అంతరించిపోతున్న జానపద కళలకు కొత్త ఊతమిచ్చేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ఐటీ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ ఐఆర్ఎస్, భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మంలో జరగనున్న "జయహెూ జానపదం" కార్యక్రమంలో పాల్గొననున్నారు. జానపద హంగామాలతో, పల్లె సంస్కృతికి అద్దంపట్టే ఈ వేడుక వండర్ మరియు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధనలో భాగంగా నిలుస్తోంది.

**జానపద కళాకారుల కలలకు నూతన దారులు**

తెలుగు భాషా వైభవం, పల్లె సంస్కృతి, ఆచారాలను ప్రోత్సహించే జీవన్ లాల్ గారు పల్లె ప్రజలతో తన అనుబంధాన్ని పునరుద్ధరిస్తూ, గతంలో ఎన్నో ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సొంత నిధులతో గ్రామాల్లో క్రీడలు, పల్లె పాటలు, కళా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆయనది ప్రత్యేకమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవన్ లాల్ గారు, బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హాజరుకానున్నారు. జానపద కళాకారులతో చర్చించి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు.

**జానపద కళల ప్రాధాన్యం**

తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, "జానపద కళలు మన సంస్కృతికి ప్రతిబింబం. గ్రామీణ జీవితానికి నిదర్శనమిచ్చే ఈ కళలను కాపాడుకోవడం మనందరి బాధ్యత," అన్నారు. జీవన్ లాల్ గారు మాట్లాడుతూ, "జానపద కళలను ప్రపంచానికి పరిచయం చేస్తూ, అవి మరింత వెలుగొందేలా కార్యాచరణ చేపట్టాలి," అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పల్లె కళాకారులకు కొత్త ఆశలు, అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.





# బగలాముఖీ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు....

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ దంపతులు శనివారం కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి హరిద్రార్చన, అభిషేకం, రుద్రయామల, బగలా అష్టోత్తర శతనామార్చనలతో శివకుమార్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిచి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారి మహామంత్ర హావనము నిర్వహించడం జరిగినది. ప్రత్యేక పూజలలో తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,పత్రాల శ్రీనివాస్ గౌడ్, సూర్యం కుమార్ గౌడ్ దంపతులు, మానస, శివకృష్ణ, మాధురి, అభినవ్, శ్రీరామ్, నిర్వాన్, ఐరా, ప్రణయ్, రాజశ్రీ, పద్మిని, రాఘవేందర్, అతిషయ్, అభ్యుదయ్, శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, వివేక్ శర్మ, కమలేష్ పండిత్, తదితరులు పాల్గొన్నారు.



# గోమారం గ్రామంలో పీఏసీఎస్ బ్యాంక్ కొనసాగించాల్సిందే.....

## గోమారం రైతులు డిమాండ్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

ఎన్నో ఏండ్ల క్రితం రైతుల శ్రేయస్సు కోసం ప్రారంభించబడ్డ గోమారం పీఏసీఎస్ బ్యాంకును ప్రభుత్వం తిరిగి కొనసాగించాలని గోమారం రైతులు, బ్యాంక్ ఖాతాదారులు శనివారం డిమాండ్ చేశారు. రైతుల పక్షాన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ 1963 సంవత్సరంలో వంద మంది ఖాతాదారులతో విశాల పరపతి సంఘం పేరుతో గోమారంలో రైతులు బ్యాంక్ ఏర్పాటు చేసుకోవడం జరిగినదని, ఇందులో గోమారం, నవాబ్ పేట,సికింద్లాపూర్, పెద్దగొట్టిముక్కుల, చెన్నాపూర్,చెంది, బిజిలిపూర్, గంగాయిపల్లి, పరికిబండ, ప్రస్తుత గుమ్మడిదల మండలం కానుకుంట, కొత్తపల్లి రెవిన్యూ గ్రామాలకు చెందిన రైతులు సభ్యత్వం తీసుకుని ఖాతాదారులుగా చేరి సేవలు వినియోగించుకోవడం జరిగినదని అన్నారు. 1987లో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో విశాల పరపతి సంఘం కాస్త అధికారికంగా గోమారం కో ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని ఆయన గుర్తు చేశారు.చంద్రబాబు హయాంలో పీఏసీఎస్ బ్యాంకుకు 2004లో స్వంత భవనం నిర్మించగా అప్పటి జిల్లా మంత్రి చెరుకు ముత్యంరెడ్డి ప్రారంభించడం కూడ జరిగినదని వివరించారు. 2006 సహకార సంఘం ఎన్నికలలో ప్రభుత్వం గోమారం బ్యాంకును శివ్వంపేట సోసైటీ బ్యాంకులో కలపడం జరిగినదని, గోమారం పరిసర గ్రామాలలో పూర్తిగా వ్యవసాయంపైనే రైతులు ఆధారపడి జీవిస్తుంటారని, రైతులకు మరింత మేలు చేయడానికి ప్రభుత్వం తిరిగి గోమారం సహకార సంఘం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి విషయం తీసుకెళ్తామని ఆయన తెలిపారు.



# శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు

## గూడూరు ప్రాంతాన్ని మరో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

## శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

మండలంలోని గూడూరు గ్రామంలో స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్ - అంజమ్మ స్మారకార్థం నిర్మితమవుతున్న శ్రీగురుపీఠంలో ప్రపంచంలోనే ఎక్కడ లేనివిదంగా దత్త పంచాయతనం, షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగినదని శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు అన్నారు.శనివారం సాయిబాబా ఆలయ గర్భగుడి నిర్మాణానికి విరాళాలు అందించిన దాతల స్వహస్తలతో సాయిరాం నామంగల ఇటుకలతో నిర్మాణానికి మంత్రోక్తంగా శ్రీకారం చుట్టడం జరిగినది. అంతకు ముందు శ్రీగురుపీఠం బాలలయంలో దత్తపంచాయతనం, సాయినాథునికి శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులతో ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేయించడం జరిగినది. అనంతరం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే శివ్వంపేట, గూడూరు ప్రాంతాలను గొప్ప ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే మొదటగా శివ్వంపేటలో శ్రీబగలాముఖీ శక్తిపీఠం చేపట్టామని, అమ్మవారి శక్తిపీఠం నేడు ప్రపంచ ఖ్యాతిని గడించడం జరిగినదని, తదుపరి గూడూరులో శ్రీగురుపీఠం నిర్మాణానికి పూనుకోవడం, త్వరతగతిన నిర్మాణాలను కూడ పూర్తి చేసుకోవడం జరిగినదని ఆయన అన్నారు. మార్చి నెలలో విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాలను ఐదు రోజుల చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు సూర్యం కుమార్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, యాదగిరి యాదవ్, బల్కంపేట భాస్కర్, ఆలయ శిల్పి బాలసుబ్రమణ్యం, బాసంపల్లి రామగౌడ్,పైనం యాదగిరి,కములయ్యగారి అర్జున్,కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ భూములకే రైతుభరోసా

## 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం

**భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం**

**వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ**

**జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,జనవరి4 తెలుగు వెలుగు:**

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్ల జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

**చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం**

**ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది**

**సిఎం చేతకాని తనం బయపడుతోంది**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జనవరి4 తెలుగు వెలుగు:**

కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసిందని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు



పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

## కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**



పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

# చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

## ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.





# ఎట్టకేలకు బాలికల ఆచూకీ లభ్యం

**ఉచిత బస్సు కావడంతో సరదాగా షికార్లు**

**సెల్‌ఫోన్ ఆధారంగా ఆచూకీ గుర్తింపు**

**నిజామాబాద్,జనవరి4 తెలుగు వెలుగు:**

అదృశ్యమైన నవీపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినుల ఆచూకీ ఎట్టకేలకు లభించింది. సెల్‌ఫోన్ ఆధారంగా వారిని గుర్తించారు. దీంతో తల్లిదండ్రుడు ఊపిరి పీల్చుకున్నారు. ఉచిత ప్రయాణం కావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కిన బాలికలు నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల్లో చక్కర్లు కొట్టారు. ఓ విద్యార్థిని వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా వారిని ట్రాక్ చేసిన పోలీసులు ఎట్టకేలకు కేసును ఛేదించారు. వారిని సురక్షితంగా కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, ఒకేసారి బాలికలు తప్పిపోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేసును సవాల్‌గా తీసుకున్న నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వినయ్ చాకచక్యంగా పరిష్కరించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థినిలు స్థానికంగా ఉన్న బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. నూతన సంవత్సరం కావడంతో పలు ప్రాంతాలకు వెళ్లి చూసొద్దామని ఆ ముగ్గురు స్నేహితురాళ్లు ఎ÷–లాన్ చేశారు. అనుకున్నదే తడవుగా ఈనెల 2న(గురువారం) ఉదయం పాఠశాలకు వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుంచి వచ్చేశారు. ఆ తర్వాత పాఠశాలకు వెళ్లకుండా బోధన్ బస్సు ఎక్కి వెళ్లిపోయారు. అయితే స్కూల్‌కి రాకపోవడంతో పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. ఉదయాన్నే బయలుదేరి పాఠశాలకు వచ్చారని తల్లిదండ్రులు చెప్పగా.. ఇక్కడికి రాలేదంటూ వారు సమాధానం ఇచ్చారు. మేరకు బాలికల కోసం వారివారి తల్లిదండ్రులు తీవ్రంగా గాలించారు. గురువారం సాయంత్రం వరకూ వారి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు బాలికల కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు.



మరోవైపు విద్యార్థులు పలు ప్రాంతాలను చుట్టేసేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడుకున్నారు. ముందుగా వారు నవీపేట నుంచి బోధన్ వెళ్లారు. అనంతరం బోధన్ నుంచి నిజామాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ ప్రాంతాలకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం నవీపేటకు చేరుకున్నారు. అయితే మళ్లీ వాళ్లు ఆటోలో నిజామాబాద్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఓ బాలిక మాత్రం తాను రానని చెప్పి ఇంటికి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఆ విద్యార్థిని తన స్నేహితురాళ్లకు ఫోన్ చేసింది. తాము నిజామాబాద్‌లో ఉన్నట్లు చెప్పగా తిరిగి అక్కడికి వెళ్లిపోయింది.అయితే బాలిక అక్కడికి వెళ్లే సరికి మిగతా ఇద్దరూ అక్కడ లేరు. దీంతో విద్యార్థిని నిజామాబాద్ బస్టాండ్‌లోనే ఉండిపోయింది. అప్పటికే వీరి కోసం గాలిస్తున్న పోలీసులకు ఈ చిన్నారి కనిపించింది. వెంటనే ఆమెను రక్షించి అసలేం జరిగిందంటూ ఆరా తీశారు. దీంతో జరిగిన విషయం పోలీసులకు చెప్పింది. బాలిక ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా ఇద్దరి కోసం పోలీసులు గాలించారు. ఓ విద్యార్థిని వద్ద సెల్ ఫోన్ ఉన్నట్లు తెలుసుకుని దాన్ని ట్రాక్ చేశారు. దీంతో వారు కరీంనగర్ నుంచి నిజామాబాద్ వస్తున్నట్లు తెలుసుకున్నారు. శుక్రవారం సాయంత్రం వారు బస్టాండ్‌కు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అయితే తాము గురువారం రాత్రంతా కరీంనగర్ బస్టాండ్‌లో ఉన్నట్లు విద్యార్థినిలు చెప్పారు. అనంతరం ముగ్గురికీ కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు.. తల్లిదండ్రుల వద్ద వారిని చేర్చారు. దీంతో కథ సుఖాంతం అయ్యింది.

# సామాన్య భక్తులు లక్ష్యంగా వైకుంఠ దర్శనం

**తిరుమల,జనవరి4తెలుగు వెలుగు:**

తిరుమలలో వైకుంఠ ఏకాదశికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తితిదే ఈవోతో టోకెన్ల జారీ ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి సర్వదర్శన టోకెన్ కౌంటర్ల ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. సామాన్య భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. వీఐపీలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ నెల 9న ఉదయం 5.30 గంటలకు కౌంటర్ల ద్వారా వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్ల జారీ చేయనున్నారు. తిరుపతిలోని 9 కేంద్రాల్లో 91 కౌంటర్లలో టోకెన్లు ఇవ్వనున్నారు. తోపులాటలు జరగకుండా సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.



# కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు

**ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని ఆరోపించారు. ఆ కేసులో ఒక్క పైసా అవినీతి కూడా జరగలేదన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ నోటీసు ఇచ్చింది.. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. బేషరతుగా వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షన్నర కోట్లు అప్పులు చేసి కొంత మంత్రులు దోచుకుని, ఢిల్లీకి కప్పం కట్టారని కేఏ పాల్ ఆరోపించారు. త్వరలో రైతులకు ప్రభుత్వం చేసింది నష్టాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఇతర పార్టీల వారు ఏమైనా నగదు, గిఫ్ట్ లు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం తమ పార్టీకే వేయండని కేఏ పాల్ కోరారు.ప్రజాశాంతి పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఊడిపోయే ముక్కు లాంటి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టమని.. ఆయనను ఐదు సార్లు కలిశానని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అప్పు చేశాడు.. ఇంకో లక్ష కోట్లు అప్పు చేస్తాడని అన్నారు. తాను అధికారంలోకి వస్తే లక్ష కోట్లు తీసుకుని వస్తానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వ్యవస్థను పాడు చేయడానికి చంద్రబాబు తీసుకుని వచ్చాడు.. వర్గీకరణ కోసం మాలలు, మాదిగలు కొట్టుకుంటున్నారని కేఏ పాల్ తెలిపారు.



# ఘనంగా వ్యాపారవేత్త కల్లూరి సత్యనారాయణ జన్మదిన వేడుకలు...

**శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ప్రముఖ వ్యాపారవేత్త కల్లూరి సత్యనారాయణ 75 వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా మదీనా గూడలో జరిగిన కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులకు పూల బొకే ఇచ్చి 75 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పావురాలతో బెట్టింగ్

**ముగ్గురు వ్యక్తులపై పోలీసుల కేసు**

**వికారాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా పరిగిలో ఉదయం పావురాలను ఎగురవేస్తుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై పరిగి పోలీసులు కేసు నమోదు చేశారు. గేమింగ్ యాక్ట్ బర్డ్స్ క్రుయాల్టీ యాక్ట్ లా కింద కేసు నమోదు చేశారు. 100 కిలోమీటర్లు ప్రైజ్ మనీ.. తర్వాత 200 కిలోమీటర్ల ప్రైస్ మనీ.. తర్వాత 300 కిలోమీటర్ల ప్రైస్ మనీ ఇలా బెట్టింగులకు పాల్పడుతున్నారు. పరిగి నుంచి సత్యసాయి జిల్లా గోరంట్ల గ్రామానికి సరిగ్గా 300 కిలోమీటర్లు ఉండడంతో.. ఈ పందెంలో పరిగి పట్టణాన్ని ఎంచుకొని ఇక్కడి నుంచి 300 పావురాలను వదలాలని చెప్పడంతో ముందుగా రెండు బాక్సులలోని 30 పావురాలను ఇద్దరు వ్యక్తులు విచారణలో వదిలినట్లు పోలీసులు తెలిపారు. మిగతా 250 పావురాలు బాక్సులలో ఉన్నాయని పోలీసులు చెప్పారు. కాగా.. ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు.. పావురాలను వదిలే విషయం కోర్టు నిర్ణయిస్తుందని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 40 పావురాలను ఆకాశంలోకి వదిలి పందెం పెట్టుకున్న వ్యక్తులను స్థానికులు నిలదీయగా బండారం బయటపడింది. ముందు పావురాలకు ట్రైనింగ్ ఇస్తున్నామని బుకాయించగా.. పోలీసులకు సమాచారం ఇవ్వొద్దంటూ స్థానికులతో బేరసారాలు జరిపారు. అనుమానం వచ్చి స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో రంగలోకి దిగిన పోలీసుల బెట్టింగ్ రాయుళ్లను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పావురాల బెట్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పావురాల బాక్సులపై కోడ్ నంబర్లు.. పావురాల కాళ్లకు కోడ్ నెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.



# విమర్శలు చేస్తే తప్పుడు కేసులు

**టిడిపి కూటమి ప్రభుత్వంపై కాకాణి విమర్శలు**

**నెల్లూరు,జనవరి4తెలుగు వెలుగు:**




టీడీపీ ఎమ్మెల్యేలను విమర్శించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ తీరును, ముఖ్యంగా ఎమ్మెల్యేలను విమర్శించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ తీరును మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే నెల్లూరు జిల్లా ఎస్.పి. తన విధులకు కాస్త దూరంగా ఉంటున్నాడని, వెంకటాచలం మాజీ జెడ్పిటిసి వెంకట శేషయ్య యాదవ్ పై శ్రావణి అనే మహిళ ఫిర్యాదు చేయించి తప్పుడు కేసు నమోదు చేయించారన్నారు. ఆ కేసులో శ్రావణి తన వద్ద ఖాళీ పత్రాలపై సంతకాలు చేయించుకున్నట్లు పేర్కొందని తెలిపారు. కానీ, మెటీరియల్ ఏవిడెన్స్ ఉందని చెబుతూ.. మళ్లీ ఆ రిమాండ్ రిపోర్ట్ ను మార్చి తీసుకెళ్లారని అన్నారు. కొవ్వురూలో స్టాంపు వెండర్ లోక్ నాథ్ సింగ్ నుంచి కొనుగోలు చేశారని ఆయన అన్నారు. ఆయన పాత తేదీని వేసి స్టాంప్స్ ను శ్రావణికి విక్రయించారని, తేదీలు మార్చినట్లు కోవూరు సబ్ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా ఇచ్చిన వివరాలు ఉన్నాయని అన్నారు. న్యాయ వ్యవస్థను పోలీసులు తప్ప దోవ పట్టించారన్నారు. జిల్లా ఎస్.పి. విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఘటనా స్థలానికి రాకుండానే నివేదిక ఇచ్చారని అన్నారు. ఇలాంటి కేసులకు వైసీపీ నేతలు భయపడరని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్కలు సరిచేస్తామని అన్నారు. సోమిరెడ్డి చేసిన అవినీతిని వెంకట శేషయ్య ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన అన్నారు. నాపై వేదయపాలెం స్టేషన్ లో ఒక కేసు పెట్టారని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడనన్నారు. 2029 వరకూ నన్ను అరెస్టు చేసి జైలులో పెట్టినా.. ఆక్కడ నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తా అని వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్ కుట్రలు

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల్గ÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.



# విశాఖలో నేవీడే విన్యాసాలు తిలకించిన సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం,జనవరి4తెలుగు వెలుగు:**

'నేవీ డే' సందర్భంగా విశాఖలోని ఆర్కే బీచ్‌లో భారత నౌకాదళ వాయువిభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. విన్యాసాల్లో భాగంగా భారత నౌకాదళ పాటవం, పరాక్రమం ప్రదర్శించారు. దాదాపు 8వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో జాతీయ జెండా, నేవీ జెండాను ఎగురవేసి ఆహుతులను ఆశ్చర్యపర్చారు. సాగర తీరంలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్లు, ట్యాంకర్లు సందడి చేశాయి. ఉగ్రవాదుల నుంచి బంధీలను రక్షించే క్రమంలో యుద్ధ విన్యాసాలు, సముద్రంలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల సాయంతో రక్షించే విధానం ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆకట్టుకుంది. సముద్రంలో బంకర్ పేలుళ్లు అబ్బురపరిచాయి. నేవీ డే విన్యాసాలను తిలకించేందుకు వచ్చిన నగరవాసులతో సాగర తీరం జనసంద్రంగా మారింది.



# గేమ్‌ఛేంజర్‌కు బెనిఫిట్‌షో

**టిక్కెట్ ధరలు పెంచుతూ ప్రభుత్వం ఆదేశం**

**అమరావతి,జనవరి4తెలుగు వెలుగు:**

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' కియారా అద్వాణీ కథానాయిక. దిల్ రాజు నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం టికెట్ ధరల పెంపుతో పాటు, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇచ్చింది. అర్ధరాత్రి 1గంట బెనిఫిట్ షో టికెట్ ధరను రూ.600 నిర్ణయించారు. అలాగే, జనవరి 10న ఆరు షోలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉదయం 4 గంటలకు ప్రత్యేక షో నిర్వహించేందుకూ అనుమతి ఇచ్చారు. మల్టీ ప్లెక్స్‌లో అదనంగా రూ.175 (జీఎస్టీతో కలిపి), సింగిల్ థియేటర్లలో రూ.135 (జీఎస్టీతో కలిపి) వరకూ టికెట్ పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. జనవరి 11 తేదీ నుంచి 23 తేదీ వరకూ ఇవే ధరలతో ఐదు షోలకే అనుమతి ఇస్తున్నట్లు పేర్కొంది. డిసెంబరులో విడుదలైన 'పుష్ప2' టికెట్ ధరలను భారీగా పెంచుకునేందుకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ముందురోజు రాత్రి 9.30 గంటల షోకు టికెట్ ధరపై రూ.800 పెంచగా, పన్నులతో కలిపి రూ.1000 దాటిపోయింది. మల్టీప్లెక్స్‌లలో ఈ ధర ఏకంగా రూ.1200లకు చేరింది. సంధ్య థియేటర్ ఘటన తదనంతర పరిణామాల నేపథ్యంలో ఈసారి ఏపీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించింది. ప్రీమియర్ షోలు లేకుండా జాగ్రత్త పడింది. అగ్ర కథానాయకుల సినిమాలు విడుదలైనప్పుడు అర్ధరాత్రి 1గంట బెనిఫిట్ షోకు అనుమతి ఇస్తూ వస్తున్నారు. ఈసారి కూడా ఏపీ ప్రభుత్వం అదే దారిలో నడిచింది. 'పుష్ప2'తో పోలిస్తే, 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరలను కాస్త అందుబాటులోనే ఉంచింది. జనవరి 11 నుంచి 23 వరకూ అంటే దాదాపు 13 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండటంతో పాటు, ఐదు షోల ప్రదర్శనకు అనుమతి ఇవ్వడం వసూళ్లపరంగా సినిమాకు మేలు చేసే అంశం. ప్రస్తుతం టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అందరి దృష్టి తెలంగాణ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే పడింది. 'రాబోయే సినిమాల బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఉండదు' అని ప్రభుత్వ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో సంక్రాంతి సినిమాలపై ఏ నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.



# శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్

**హైదరాబాద్, జనవరి 4 తెలుగు వెలుగు:**



శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా దిగింది. ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. గుర్తించిన పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతి కోరారు. ఎమర్జెన్సీ తీవ్రతను గుర్తించిన ఏటీసీ అధికారులు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. దీంతో విమానం సేఫ్‌గా ల్యాండవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో సిబ్బందితోపాటు 144 మంది ప్రయాణిస్తున్నారు. గత నెల 21న శంషాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. చెన్నై నుంచి పుణె వెళు_న్న ఎయిర్ ఇండియాకు చెందిన విమానం శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దట్టమైన పొగమంచు కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం సుమారు మూడు గంటల పాటు ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. అనంతరం విమానాన్ని పైలట్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణిస్తున్నారు.

# తొలి జాబితాను విడుదల చేసిన బీజేపీ పార్టీ

**న్యూఢిల్లీ, జనవరి 4 తెలుగు వెలుగు:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితాను విడుదల చేసింది. ఎన్నికల్లో పోటీ చేసే 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌ను శనివారం రిలీజ్ చేసింది. న్యూఢిల్లీలో ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్ వర్మను బరిలోకి దింపింది. ఇక ఇటీవలే ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్‌కు తొలి జాబితాలో చోటు దక్కింది. ఆయన్ని బిజ్వాసన్ స్థానం నుంచి పోటీకి దింపింది. కరోల్‌బాగ్ నుంచి దుశ్యంత్ చౌటాలా, రాజౌరీ గార్డెన్ నుంచి మాజిందర్ సింగ్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ పోటీ చేయబోతున్నారు. పూర్తి లిస్ట్ ఈ కింది ట్వీట్‌లో ఉంది.



# ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కానిస్టిట్యూషన్ క్లబ్

**హైదరాబాద్,జనవరి4తెలుగు వెలుగు:**

ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కానిస్టిట్యూషన్ క్లబ్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశరాజధాని ఢిల్లీ తరహాలో దీనిని నిర్మించబోతున్నారు. దీంతో ప్రస్తుతం ఇక్కడనివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇక్కడి క్వార్టర్లు కూడా చాలా పాతపడ్డాయి.



# ఢిల్లీ ఎన్నికల కోసం 29మందితో బిజెపి జాబితా

## సిఎం అతిషిపై బరిలో రమేశ్ బిధూరి

**న్యూఢిల్లీ,జనవరి4తెలుగు వెలుగు:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి రమేష్ బిధూరిని బీజేపీ నిలబెట్టింది.ఈ జాబితాలో బీజేపీ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మను బరిలోకి దింపింది. ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ పోటీ చేయనున్నారు. ఈ స్థానంలో సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ బరిలోకి దింపింది. మరోవైపు దుష్యంత్ గౌతమ్ కరోల్ బాగ్ నుంచి, మంజిందర్ సింగ్ సిర్సా రాజౌరీ గా÷-డ్గ÷న్ నుంచి, కైలాష్ గెహ్లోట్ బిజ్వాసన్ నుంచి పోటీ చేయనున్నారు. కరోల్ బాగ్ నుంచి దుష్యంత్ గౌతమ్, రాజౌరీ గా÷-డ్గ÷న్ నుంచి మంజిందర్ సింగ్ సిర్సా, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లోట్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ సహా పలువురికి టిక్కెట్లు ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అల్కా లాంబా పోటీ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ శుక్రవారం ప్రకటించింది. అల్కా కాంగ్రెస్‌ను వీడి 2013లో ఆప్‌లో చేరి 2015లో చాందినీ చౌక్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో చాందినీ చౌక్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ 48 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ముందుగా రెండు జాబితాలను విడుదల చేసి 47 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై జంగ్‌పురా నుంచి ఫర్హాద్ సూరీని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. కాగా, బీజేపీ సర్దార్ తర్విందర్ సింగ్ మార్వాను రంగంలోకి దించింది.



# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

## ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి

## తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు

## ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి4తెలుగు వెలుగు:**



కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

# సినిమా టిక్కట్ ధరలు పెంచక తప్పదు

## సినిమా పరిశ్రమ ఖర్చులు పెరుగుతున్నాయి

## పెంచడం వల్ల జిఎస్టీతో ప్రభుత్వానికి ఆదాయం

## సినిమారంగానికి రాజకీయం పులమడం సరికాదు

## సమస్యలపై చర్చకు హీరోలు రావాల్సిన పనిలేదు

## గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటి సిఎం పవన్

**రాజమహేంద్రవరం,జనవరి4 తెలుగు వెలుగు:**



సినిమా టికెట్ ధరలను ప్రభుత్వం ఊరికే పెంచడం లేదని.. దాని వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలాగే సినిమా రంగానికి రాజకీయరంగు పులమవద్దని కోరారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' విడుదల సందర్భంగా రాజమహేంద్రవరంలో 'మెగాపవర్ ఈవెంట్'ను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్‌కల్యాణ్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా టికెట్ ధరల పెంపు విషయంలో నెగెటివ్ ప్రచారం జరుగుతోందని అన్నారు. 'టికెట్ ధరల పెంపు అనేది డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుంది. దర్శకుడు శంకర్ తీసిన 'జెంటిల్‌మెన్' మూవీని అప్పట్లో నేను బ్లాక్‌లో టికెట్ కొని చూశాను. అలా టికెట్ కొనడం వల్ల ఆ డబ్బు వేరేవాళ్లకు వెళ్తుంది. ప్రభుత్వం టికెట్ ధరలు పెంచడం వల్ల జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుంది. నా సినిమాలకు టికెట్ ధరలు పెంచలేదు. గత ప్రభుత్వం 'భీమ్లానాయక్' టికెట్ ధరలు పెంచకపోగా, తగ్గించింది. కూటమి ప్రభుత్వానికి సినీ నటులు అందరూ మద్దతు తెలపలేదు. అయినా కూడా మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. సినీ పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని డిప్యూటి సిఎం అన్నారు. 'టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అని కాదు. భారతీయ చిత్ర పరిశ్రమ అనేదే మన నినాదం కావాలన్నారు. హాలీవుడ్ పద్ధతులు పాటించకపోయినా 'వుడ్' మాత్రం తీసుకున్నాం. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించాలి. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలంటే సినిమాలు తీసే వాళ్లే మాట్లాడాలి. సినిమాలు తీసే వాళ్లతోనే మేం మాట్లాడుతాం. సినిమా టికెట్ ధరల విషయంలో హీరోలతో పనేంటి నిర్మాతలు రావాలి. లేదా ట్రేడ్ యూనియన్ బాడీలు రావాలి. హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలనేంత కిందిస్థాయి వ్యక్తులం కాదు. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం కొనసాగిస్తున్నాం. ఆయన రాజకీయాలతో సంబంధం లేకుండా తోటి నటులను గౌరవించేవారు. సినీ పరిశ్రమపై మా కూటమి ప్రభుత్వానికి గౌరవం ఉంది. సీఎం చంద్రబాబు తెలుగు సినీ పరిశ్రమను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నిజ జీవితంలో జరగని సంఘటనలు సినిమా ప్రపంచంలో స్ఫూర్తినిస్తాయి. సినిమా మంచి, చెడు రెండింటినీ చూపిస్తుంది. ఏది తీసుకోవాలో ప్రేక్షకుల ఇష్టం. కేవలం డబ్బులు సంపాదించడం కాదు.. విలువలు నేర్పించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమాజాన్ని ఆలోచింపజేసే బాధ్యతతో సినిమాలు తీయాలని సూచించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో బలమైన యువత ఉంది. తెలంగాణ ఫిల్మ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అయిన దిల్‌రాజుగారికి ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూడకండి. తెలుగు చిత్ర పరిశ్రమ అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతంగా ఉండాలి. ఇక్కడ యువతలో ఉన్న శక్తిని వినియోగించుకోండి. రాష్ట్రంలో పలు చోట్ల స్టంట్ స్కూల్స్ పెట్టండి. సినీ పరిశ్రమలో ఉన్న నిపుణులతో యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచండి. దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్‌లాంటి వ్యక్తులను తీసుకొచ్చి స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే తదితర విషయాలపై క్లాస్‌లు తీసుకోమని చెప్పండి. కీరవాణి, తమన్‌లాంటి వాళ్ల ద్వారా సంగీతంపై అవగాహన పెంచండి. స్టూడియోలు పెట్టండి. 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన విషయాలు నేర్పండి. ప్రొడక్షన్ డిజైన్‌కు సంబంధించిన స్కూల్స్ పెట్టండి. నేను టీవీని కూడా ఎప్పుడూ చిన్న చూపులేదు. ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకారం అందించండి' అని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా తాను ఎంత పెద్ద స్టార్ హీరో అయినా, పొలిటీషియన్ అయినా ఎక్కడినుంచి వచ్చాననే మూలాలు ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశ

## నేవీ విన్యాసాల కార్యక్రమంలో చంద్రబాబు

**విశాఖపట్నం,జనవరి4తెలుగు వెలుగు:**



ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ డే ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పు నావికాదళం విశాఖలో ఉండటం అదృష్టంగా భావించాలన్నారు. విశాఖ ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అన్న సీఎం.. నాలెడ్జ్ హబ్, టూరిజం హబ్‌గా వర్థిల్లనుందని చెప్పారు. ప్రధాని మోదీ త్వరలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారని, త్వరలోనే మెట్రో రైలు కూడా రాబోతోందని తెలిపారు. అద్భుత విన్యాసాలు చేసిన నావికాదళ సిబ్బందికి అభినందనలు తెలిపారు. హుద్ హుద్ తుపాను సమయంలో నేవీ సాయం మరువలేనిదని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక్కసారిగా సముద్రతీరంలో యుద్ధ ట్యాంకులు ప్రత్యక్షమయ్యాయి.. అటు గాల్లో చూస్తే రివ్వున దూసుకెళ్తున్న ÷టైర్ జెట్స్. నీటి అడుగు నుంచి దూసుకొస్తున్న జలాంతర్గాములు. ఇదంతా జరిగింది మరెక్కడో కాదు.. మన విశాఖపట్నంలోనే. నేవీ డే ఉత్సవాల్లో భాగంగా ఇదంతా చోటుచేసుకుంది. నేవీ డే సందర్భంగా విన్యాసాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా హాజరు అయ్యారు. పాకిస్థాన్‌పై విజయానికి గుర్తుగా నేవీ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఆనవాయితీ ప్రకారం జనవరి 4వ తేదీన ఈ వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఈవెంట్‌కు అటెండ్ అయిన ముఖ్యమంత్రి.. నేవీ సెయిలర్ల విన్యాసాలను ఎంజాయ్ చేస్తూ కనిపించారు. ఉగ్రవాదులను తుదముట్టించడం, ప్రత్యర్థి దాడులను తిప్పికొట్టడం, భూమి.. నీరుతో పాటు గాల్లో అటాక్స్‌ను తట్టుకునే తీరు.. ఇలా ఈ వేడుకల్లో నేవీ సెయిలర్లు, పైలట్లు అనేక విన్యాసాలు చేశారు. వీటిని శ్రద్ధగా, ఆసక్తిగా తిలకిస్తూ చంద్రబాబు కనిపించారు.

# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

### బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం

### స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

**హైదరాబాద్,జనవరి4 తెలుగు వెలుగు:**

బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటీఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది



రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు-మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ-బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

# చీటింగ్ అంటేనే కాంగ్రెస్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 4 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని విమర్శించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్థ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించిందని గుర్తు చేశారు. కానీ పేదలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చిందని, ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదన్నారు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుందని ఎద్దేవా చేశారు. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే కాదా అని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురళీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.



# ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం

**తిరుమల,జనవరి4తెలుగు వెలుగు:**

ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు.ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి



నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

# వామన అవతారంలో భద్రాద్రి రాముడు

**భద్రాచలం,జనవరి 4 తెలుగు వెలుగు:**

భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఐదో రోజైన శనివారం వామన అవతారంలో సీతారాములు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహానివేదన అనంతరం తిరువీధి సేవ నిర్వహించారు. కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న గోదావరిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. జనవరి 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. దీంతో ఈ నెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు. కాగా, నాలుగో రోజైన శుక్రవారం నరసింహావతారంలో రామయ్య దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నిత్యకల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజాధికాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు. తర్వాత మిథిలా స్టేడియానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు.



# ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

**హైదరాబాద్, జనవరి 4 తెలుగు వెలుగు:**

ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

# ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో భారీ పేలుడు

### పేలుడు ధాటికి ఒకరు మృతి... ఏడుగురికి తీవ్ర గాయాలు

**యాదాద్రి భువనగిరి, జనవరి 4 తెలుగు వెలుగు:**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో సంభవించిన పేలుడు ధాటికి ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని బచ్చన్నపేట్ గ్రామానికి చెందిన ఎం కనకయ్యగా గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉన్న ప్రకాశ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మిగతా కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ సైరన్‌తో పరిశ్రమ యాజమాన్యం కార్మికులను అప్రమత్తం చేసింది. దీంతో భయంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. బాధితుల కుటుంబాలు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ హోదా

### ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి,జనవరి4తెలుగు వెలుగు:**

1994 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ ఎ.రవిశంకర్ అయ్యన్నార్‌కు డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి కల్పిస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులిచ్చారు. ఇద్దరు అధికారులు ప్రస్తుతం ఉన్న పోస్టుల్లోనే కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.1995 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు కూడా పదోన్నతులు కల్పిస్తూ సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్‌గా ఉన్న జి.జయలక్ష్మి, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎ.వాణి ప్రసాద్‌లకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం వారిద్దరూ అవే పోస్టుల్లో కొనసాగుతారని పేర్కొంటూ ఆదేశాలిచ్చారు.

# తిప్పర్తిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నల్లగొండ, జనవరి 4 తెలుగు వెలుగు:**

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గందం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది. కారు నుజ్జునుజ్జు కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మరో ఇద్దరికి సీరియస్‌గా ఉండటంతో, చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# ముంబైలో దారుణ అత్యాచార ఘటన

### తరగతి గదిలో ఒంటరి బాలికపై టీచర్ అత్యాచారం

**ముంబై,జనవరి4తెలుగు వెలుగు:**

ముంబైలో దారుణం జరిగింది. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన గురువులే అకృత్యాలకు తెగబడుతున్నారు. స్కూల్‌లో ఒంటరిగా ఉన్న 12 ఏళ్ల బాలికపై పీటీ టీచర్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 27న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికను బెదిరించడంతో ఇన్ని రోజులకు బయటపడింది. ముంబైలోని దాదర్ పాఠశాల గదిలో బాలిక ఒంటరిగా ఉంది. దీన్ని గమనించిన పీటీ టీచర్(38).. గది తలుపువేసి కౌగిలించుకున్నాడు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించాడు. అయితే బాలిక భయంతో ఎవరికీ చెప్పలేదు. అయితే స్నేహితురాలికి తెలియజేయగా.. ఆమె క్లాస్ టీచర్‌కు సమాచారం ఇచ్చింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో కలిసి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి శుక్రవారం నిందితుడైన ఉపాధ్యాయుడిని అరెస్ట్ చేశారు. అమ్మాయి తరగతి గదిలో ఒంటరిగా ఉన్నప్పుడు చూసి.. పీటీ టీచర్ అత్యాచారం చేసినట్లుగా సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఇదిలా ఉంటే పీటీ టీచర్ ఏడేళ్లుగా స్కూల్‌లో పని చేస్తున్నాడు. ఇలాంటి అకృత్యాలకు ఇంకెన్ని పాల్పడ్డాడన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో ఇతర బాలికలను కూడా వేధించిన సందర్భాలు ఉన్నాయేమోని పరిశీలిస్తున్నారు. నిందితుడిని కస్టడీ కోరతామని పోలీసులు తెలిపారు.





## త్రివిక్రమ్‌తో తరువాత
# ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?

పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

## ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది
# నా డ్రీమ్ : మీనాక్షి చౌదరి

'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.



# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్
## లడ్డూ తింటున్న ఫొటోలు వైరల్



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళ్తుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## 'దళపతి 69' సినిమా 'భగవంత్ కేసరి'
# రీమేక్ కాదు..
## దర్శకుడు క్లారిటీ.!




గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్డే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా ఒక వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే.టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాను దళపతి 69గా రీమేక్ చేస్తున్నట్లు.. ఇప్పటికే దీనికి సంబంధించిన తమిళం హక్కులను కూడా మేకర్స్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ వార్తలపై దర్శకుడు హెచ్.వినోద్ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు.ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# నాకు మీ సపోర్టు కావాలి :
## అగ్ర నిర్మాత నాగవంశీ



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహారాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.

## టీవీలో నాన్నను చూడడంతో
# ఎగ్జైట్ అయిన క్లీంకార

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన ఆస్కార్ విన్నింగ్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మేకింగ్‌కి సంబంధించి రీసెంట్‌గా డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ బియాండ్ అంటూ ఈ డాక్యుమెంటరీ రాగా.. ప్రస్తుతం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీని చూస్తున్న ఉపాసన అందులో రామ్ చరణ్ రావడంతో అక్కడే ఉన్న క్లీంకారను ఎవరని అడుగుతుంది. తొలిసారి నాన్నని టీవీలో చూడడంతో ఎగ్జైట్ అయ్యింది క్లీంకార. రామ్ చరణ్ నీ గురించి చాలా గర్వంగా ఉంది. గేమ్ చేంజర్ కోసం క్లీంకారతో పాటు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అంటూ ఉపాసన రాసుకోచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





# హృతిక్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్..!

ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690